## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 34

# క్రీస్తులో పరిపూర్ణత

## (THE PERFECTION IN CHRIST)

"మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు". (మత్తయి 5:48).

"సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను, వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటి కొరకై వేగిరిపడుచు, క్రీస్తుయేసు నందు దేవుని ఉన్నత పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను. కాబట్టి మనలో సంపూర్ణులమైన వారమందరము ఈ తాత్పర్యమే కలిగి యుందుము. అప్పుడు దేనిగూర్చి యైనను మీరు వేరు తాత్పర్యము కలిగియున్న యెడల, అదియు దేవుడు మీకు బయలు పరుచును. అయినను ఇప్పటి వరకు మనకు లభించిన దానిని బట్టియే క్రమముగా నడుచుకొందము. (ఫిలిప్పీ 3:13-16).

"దేవుని వాక్యమును, అనగా యుగములలోను తరములలోను మరుగు చేయబడి యున్న మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు, మీ నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని యేర్పాటు ప్రకారము, నేను ఆ సంఘమునకు పరిచారకుడనైతిని, అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వరము ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయైయున్నాడను సంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను. ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువబెట్టవలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధి చెప్పుచు, ప్రతి మనుష్యునికి భోధించుచు, ఆయనను ప్రకటించు చున్నాము. అందు నిమిత్తము నాలో బలముగా, కార్యసిద్ధి కలుగజేయు ఆయన క్రియాశక్తిని బట్టి నేను పోరాడుచు ప్రయాసపడుచున్నాను. (కొలస్సీ 1:26-29),

ఎఫెసీ 4:11 నుండి 13వరకు, ఆలేఖనము గూర్చి బ్రదర్ బ్రైన్ హాంగారు ప్రశ్నవేయబడిరి: టేపుల ద్వారా టేపు వర్తమానములు వినుట) ద్వారా పరిశుద్ధులు పరిపూర్ణత అంతయూ పొందుదురా, లేక మేము ఇక్కయుంచాలా, ఆత్మ యొక్క వరములు పని చేయుచున్న సంఘము యొక్క వివిధమైన కార్యాలయములు మమ్ములను పరిపూర్ణత చేయుటకు సహాయపడతాయా? మా హృదయములు ప్రభువు యొక్క వాక్యమునంతయూ నమ్మియున్నవి. లేదు. పరిపూర్ణత కొరకు వారు సంఘమునకు రావలసియున్నది.

సంఘమునొద్ధ, మనము ఒకరితో ఒకరము సహవాసము చేస్తాము, కాని పరిపూర్ణత

దేవునికి మనకు మధ్య వస్తుంది. పరిశుద్ధాత్మలో క్రీస్తు రక్తమే మనలను పరిపూర్ణులుగా చేస్తుంది.

కాబట్టి మనమధ్య కొన్ని వరములు పనిచేయుచున్నవి, మరియు మీతో ఎవరితో నైనను సహవాసము చేయుటకు మాకు సంతోషము, దానికి మార్గమున్నది. మీరు పని చేయుచున్నారు, లేక వచ్చి మాతో సహవాసము చేయాలనుకొనుచున్నారు. మీ కొరకు మేము ఏదైనా చేస్తాము, దాని గూర్చి మాకు ఎంతో సంతోషము, కాని పరిపూర్ణత దేవునికి చెందియున్నది. (1) ఇప్పుడు: "క్రీస్తును గూర్చిన మూలోపదేశము నూని సంపూర్ణులనుగుటకు సాగిపోదము". (హెబ్రీ 6:1)

పౌలు ఆ విషయములను చెప్పుట నాకు సంతోషము. ఒకే స్థలములో ధీర్ఘకాలముందుటకు పౌలు ఎన్నడూ ఇష్టపడేవాడుకాదు లోతుగా కదలవలెనని అతడు ఇష్టపడేవాడు. ఒకసారి లేఖనములో అతడన్నాడు, "వెనుక ఉన్నవి మరచి ముందున్నవాటి కొరకై వేగిరిపడుచు, ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను." చూడండి, ఆయన ముందుకు వేగిరపడుచున్నాడు (ఫిలిప్పీ 3:13-16). ఇక్కడ అతడన్నాడు. "క్రీస్తును గూర్చిన మూలోపదేశమును మాని... (ఆయన ఎవరైయున్నాడు, ఆయన ఏమైయున్నాడు)... సంపూర్ణులమగుటకు సాగిపోదము..".

మొదట మనము కనుగొనాలి, "మనము పరిపూర్ణులుగా యుండగలమా?" మనము లేఖనములో కనుగొంటాము. మత్తయి 5:48, దేవుడున్నంత పరిపూర్ణముగా మనము కూడా ఉండవలసియున్నది. లేనిచో మనములోనికి వెళ్ళలేమని యేసు చెప్పియున్నాడు.

అప్పుడు మనలో ప్రతిఒక్కరము పాపములో జన్మించియున్నామని, అతిక్రమములో రూపు దిద్దబడియున్నామని, అబద్ధములాడుచు ఈలోకములోనికి వచ్చామని మనము కనుగొంటాము. మరియు మనలను గూర్చి ఒక్క మంచి విషయము కూడా లేదు (రోమా 3:9-18). కాబట్టి మనము ఎన్నడైనా ఎలా పరిపూర్ణత చెందగలము?

ఇప్పుడు, దానినే మనము ఇక్కడ కనుగొంటాము (పైన చదువుచూ, మాట్లాడుచూ, లేఖనముతో లేఖనమును తీసుకొనుచు) యేసు, ఒక్క అర్పణచేత ఈయన పరిశు ద్ధపరచుబడువారికి సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు( హెబ్రీ 10:14). అప్పుడు మనము క్రీస్తు ద్వారా పరిపూర్ణులము (రోమా 8:1), మరియు తీర్పు నుండి మనము క్రీస్తు ద్వారా విడుదల పొందియున్నాము (యోహాను 11:25-26). మనము క్రీస్తు ద్వారా ఎన్నడూ మరణించము. మనము మరణమును కోల్పోయి క్రీస్తు ద్వారా జీవమును కనుగొన్నాము ఏసంఘముద్వారా కాదు. ఏసంఘ శాఖద్వారాకాదు, అందమైన దాని ద్వారాకాదు, బాషలతో మాట్లాడుట ద్వారాకాదు, కేకలు వేయుట ద్వారా కాదు, ఊగటం ద్వారా కాదు, ఆత్మలో నాట్యము చేయుట ద్వారా కాదు, కాని కృపద్వారా! (ఎఫెసీ 2:8-9), (2)

పౌలు అన్నాడు, "ఆ విషయములన్నిటిని మనము ప్రక్కన పెడదాము". (హెబ్రీ 6:1- 3). వచనము తరువాత వచనము మనము తీసుకొంటాము, వాటిలో ఒక్కొక్కటి బాప్తిస్మము, దానిని మనము నమ్ముతాము. "ఒకే నిరీక్షణ, ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మముమొక్కటే. (ఎఫెసీ 4:4-6). ఒక బాప్తిస్మము యున్నదని మనము నమ్ముతాము. మృతుల పునరుద్ధానము నందు మనము నమ్మిక కలిగియున్నాము, సంపూర్ణముగా. యేసు చనిపోయి తిరిగి లేచియున్నాడని మనము నమ్ముతాము. దానిని మనము నమ్ముతాము. రోగుల మీద చేతులుంచుట, దానినే అది చెప్పినది "నమ్మిన వారి వలన ఈ సూచకక్రియలు కనబడును. రోగుల మీద చేతులుంచినపుడు వారు స్వస్థత నొందుదురు". (మార్కు 16:18). దానిని మనము నమ్ముతాము. కాని అది యేమిటి? పౌలు అన్నాడు, "ఇవన్నియు మృతమైన కార్యములు". అవి ఏదో నీవు చేయునవి. ఇప్పుడు మనము సంపూర్ణులమగుటకు సాగిపోదము. ఓ, మై.

మనము ఆలయములోనికి వచ్చుచున్నాము, పునాధిలోనికి కాదు, ఆలయము, స్వయముగా ఆలయము. అదే పునాదియైయున్నది. ధర్మశాస్త్రము, మరియు నీతి, మరియు సంఘములో చేరుట, బాప్తిస్మము పొందుట, మరియు హస్తనిక్షేపణము. అవన్నియు సంఘ క్రమములు, కాని ఇప్పుడు పరిపూర్ణతలోనికి వెళదాము. సంపూర్ణముగా చేయబడినవాడు. ఒక్కడే ఆయనే యేసు.

ఇప్పుడు 1 కొరింధీ 12అ?. ఆశరీరములోనికి మనము ఎలా వెళ్ళగలము? "చేతులు కలుపుటద్వారానా?" లేదండి. "సంఘములో చేరుట ద్వారానా?" లేదండి. "వెనుకకు లేక ముందుకు బాప్తిస్మము పొందుట ద్వారానా? తండ్రి, కుమార, పరిశు ద్ధాత్మ నామములోనా"? యేసుక్రీస్తు నామములోనా? షారోను పద్మము నామములోనా, లోయలో పుట్టు లిల్లీ పద్మములోనా, ఉదయ నక్షత్రనామములోనా? నీవు కోరినది అది ఏదైనా? దానితో అది చేయునది ఏమియులేదు, అది కేవలము దేవునిముందు మంచి మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే. (1పేతురు 3:20-21). అయినను మనము చిన్నచిన్న విషయములను గూర్చి ఎక్కువ ఆందోళన చేస్తూ, ఎక్కువగా లోలోపల మదనపడుచూ, వాదిస్తూ, చీలికచేస్తూ, మరియు భేధములను కలిగించుచున్నాము. అది నిజము, కాని అవన్నియుమృతమైన కార్యములు. మనము పరిపూర్ణతలోనికి వెళ్ళుచున్నాము.

ఆ కార్యములు నేను చేసియున్నాను. ఒక సేవకుడు నీకు బాప్తిస్మమిచ్చియున్నాడు, నీముఖము ముందుకు వంచియిచ్చాడో, లేక వెనుకకు వంచియిచ్చాదో, లేక మూడుసార్లు ముంచాడో, నాలుగుసార్లు ముంచాడో, లేక ఒకసారి ముంచాడో, లేక అతడు దానిని ఎలాచేశాడో, అది దానితో చేయునది ఏదియులేదు. ఎలాగైతే నీవు ఆ సంఘసవాసములోనికి కేవలము బాప్తిస్మము పొందియున్నావు. ఆయన మరణము, సమాధి, మరియు క్రీస్తు యొక్క పునరుద్ధానమును నమ్మావు. ఆ సంఘమునకు ఋజువు చేశావు.

రోగుల స్వస్థత కొరకు వారిపై చేతులుంచుట, అది అద్భుతమైనది. కాని అదంతయూ సహజమైనది. నీవు ఎంత నిశ్చయముగా జీవించుచున్నావో, అంతే నిశ్చయముగా ఆ శరీరము మరలా చనిపోవును. అదిమరలా చనిపోతుంది. ఇప్పుడు ఆకార్యములన్నిటిని ఒక ప్రక్కనపెట్టి. పరిపూర్ణత లోనికి వెళదాము.

మనము పరిపూర్ణతను ఎలా పొందగలము? దానినే మనము తెలుసుకొన వలసి యున్నది. క్రీస్తు పరిపూర్ణత చెందియున్నాడు (హెబ్రీ 7-8). “మన దోషములను దేవుడు ఆయనపై వేసియున్నాడు. మన అతిక్రమములనుబట్టి ఆయన గాయపర్చబడెను, మన దోషములను బట్టి నలుగగొట్టబడెను, మన సమాధానార్థమైన శిక్ష ఆయన మీదపడెను ఆయన పొందిన దెబ్బలచేత మీరు స్వస్థత నొందియున్నారు” (యెషయ 53:4-7). ఆశరీరములోనికే మనము వెళ్ళవలసియున్నది. అదే శరీరము. ఎందుచేత? నీవు శరీరములో యున్నట్లైతే, నీవు ఎన్నడూ తీర్పును చూడవు (యోహాను 5:24) నీవు ఎన్నడూ మరణమును రుచిచూడవు. నీవు శరీరములో యున్నపుడు, నీవు మరణమంతటినుండి, తీర్పునుండి, పాపమునుండి, మరియు ప్రతిదానినుండి నీవు తప్పించబడ్డావు.

భోదకులారా, మీరు దానిలోనికి ఎలా వెళ్ళగలరు? ఈ ఆలయములో చేరుటద్వారానా”? ఇంకనూ నీవు తప్పిపోయియున్నావు. ఏమైననూ దానిలో చేరవద్దు మనకు ఏ పుస్తకమునులేదు. “మనము దానిలోనికి ఎలా వెళ్ళగలము? ఎదో సంఘములో చేరుటద్వారానా?” లేదండి.. “నీవు దానిలోనికి ఎలా వెళ్ళగలవు”? నీవు దానిలోనికి జన్మించి యున్నావు (1 పేతురు 1:23). “ఒకే ఆత్మద్వారా మనమందరము ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము”. (1కొరింథీ 12:13).

పరిశుద్ధాత్మ బాప్తిస్మముద్వారా, ఆశరీరములోనికి మనము బాప్తిస్మము పొందియున్నాము మరియు పాపమునుండి విడుదల పొందియున్నాము. దేవుడు ఎంత మాత్రము నిన్ను చూడదు ఆయన క్రీస్తును మాత్రమే చూచును. మరియు నీవు ఆ శరీరములో యున్నపుడు దేవుడు ఆ శరీరమునకు తీర్పు తీర్చలేదు. ఆయన ఇదివరకే దానికి తీర్పు తీర్చియున్నాడు. ఆయన మన తీర్పును స్వీకరించి మరియు మనలను లోనికి ఆహ్వానించి యున్నాడు. విశ్వాసము ద్వారా, కృపద్వారా, మనములోనికి నడచి మనక్షమాపణను అంగీకరిస్తాము. (ఎఫెసీ 2:8- 9), మరియు పరిశుద్ధాత్మ ఆయనతో ఈ సహవాసములోనికి మనలను తెస్తుంది. ఇక మనము ఎంతమాత్రము లోకకార్యములు వెంబడి నడువము, కాని మనము ఆత్మలో నడుస్తాము. బ్రతికించబడియున్నాము, వాక్యము మనయొద్దకు వచ్చినది. ఆయన నాకు బదులుగా చనిపోయియున్నాడు. నేను బ్రతికించబడ్డాను. నేను ఇక్కడ యున్నాను. ఒకప్పుడు పావములద్వారా అపరాధములద్వారా నేను చనిపోయియున్నాను. ఇప్పుడు బ్రతికించబడియున్నాను, (ఎఫెసీ 2:1-5). నా ఆశలన్నియూ ఆయనను సేవించుటయే. నా ప్రేమంతయూ ఆయనకే. నేను వేటాడుచున్నట్లైతే, నేను చేపలు పట్టుచున్నట్లైతే, నేను బంతి ఆట ఆడుచున్నట్లైతే...

నేను ఏది చేసినప్పటికి, నేను తప్పక, “ క్రీస్తును”, నాలో కలిగియున్నాను”, అలాటి జీవితము మనుషులు ఆరీతిగా యుండునట్లుగా ఎదురుచూస్తుంది. వ్యర్ధమైన మాటలు కాదు, చాడీలు చెప్పుటకాదు, మీ సంఘములను గూర్చి వాదోపవాదములు. కాదు. అది మీకు అర్ధమైనదా? “ఒకే ఆత్మద్వారా ఆశరీరములోనికి మనము బాప్తిస్మము. పొందియున్నాము. “నేను రక్తమును చూచినపుడు నేను మిమ్మును దాటిపోయెదను”. (నిర్గమ 12:13). (3)

నిత్యమైన తనసంకల్పము యొక్క దశలను తన రహ్యాములోయుంచుకొని ఇప్పుడు మనకు బయలుపర్చియున్నాడు. గమనించండి, పరిపూర్ణతలో ఇంకనూ అక్కడ మూడుదశలున్నవి. ఆయన ప్రపంచమును విమోచించినట్లుగానే. ఆరీతిగానే ఆయన తన సంఘమును విమోచించును, ప్రజలను ఆయన మూడు దశలలో విమోచించును. ఇప్పుడు, మొదటిది లూధరు భోధించిన నీతికరణము, రెండవది శుద్ధీకరణము, వెస్లీ భోధించినది మూడవది పరిశుద్ధాత్మ బాప్తిస్మము. అది నిజము. తరువాత ఎత్తబడుట వస్తుంది. (4)

స్నేహితుడా, నీవు రక్షించబడాలని మేము కోరుచున్నాము, మీరు నింపబడవలెనని మేము కోరుచున్నాము. గుర్తుంచుకోండి, మీరు రక్షించబడియున్నారు, మంచిదే. క్రీస్తును అంగీకరించినపుడు మీరు రక్షించబడియున్నారు. కాని పరిశుద్ధాత్మను పొందనంతవరకు మీరు మార్పుచెందియుండలేదు, ఇప్పుడు, మీరు దానిని తెలుసుకోండి. అది నిజము.

వంచించబడిన ఆ రాత్రి యేసు పేతురుతో చెప్పాడు.. అతడు ఇదివరకే రక్షించబడి యున్నాడు. ఆయనన్నాడు, “నీవు మార్పుచెందిన తరువాత నీ సోదరులను బలపర్చుము”. (లూకా 22:31-32). అది నిజము. ఓ, నిశ్చయముగా నీరక్షకునిగా నీవు క్రీస్తును అంగీకరించియున్నావు. కాని నీవు మార్పుచెందినపుడే నీవు నిజముగా మారియున్నావు. అది నిజము. అతడు ఇంకనూ మార్పుచెందియుండలేదు. ప్రభువుముందే ఆయనను శపించి, ఆయనను ఎరుగనన్నాడు, సమస్తము చేశాడు. కాని అతడు మార్పుచెందిన తరువాత...” నీవు మార్పు చెందినతరువాత, నీ సోదరులను బలపరుచుము”. అది నిజము. అది నిజమేనా? ఎలాగైనా లేఖనము చెప్పినది అదియే అది దానిని నిజము చేస్తుంది. దయ్యములను వెళ్ళగొట్టి, అద్భుతములను చేసి, అన్నిచేసిన, తన్ను వెంబడించిన పేతురుతో యేసు అన్నాడు (మత్తయి 10:1), “నీవు ఇంకనూ మార్పుచెందియుండలేదన్నాడు. కాని నీవు మార్పు చెందిన తరువాత, అప్పుడు నీ సోదరులను బలపర్చుము.” అది నిజము. అది సత్యమైయున్నది. (5)

నీవు, ఆత్మసంభంధమైన మరణము ద్వారా నీయొక్క మొదటి ఐక్యతనుండి వేరుపర్చబడినపుడు (రోమా 7:1-6), ఇప్పుడు, నీవు తిరిగి జన్మించియున్నావు లేక క్రొత్త ఆత్మసంభంధమైన ఐత్యతకు నీవు తిరిగి వివాహము కావించబడ్డావు, నీ సహజ జీవితము యొక్క లోక సంభంధమైన కార్యములకు కాదు, కాని నిత్యజీవమునకు. ఆదిలో నీయందువున్న జీవము (%+వతీఎ%) నిన్ను కనుగొన్నది.

ఇప్పుడు, నీపాత పుస్తకము నీపాత ఐక్యతతో వెళ్ళిపోయియున్నది. ఇప్పుడు, నీపాత పుస్తకములో యున్న పేరు బదిలీ చేయబడినది. ఇప్పుడు నీవంటావు," అది నా పాత పుస్తకము అనే భావముతో నీవు నాకు చెప్పుచున్నావా.." దేవుడు దానిని తన జ్ఞాపకమునకు రాని సముద్రములో పడవేసియున్నాడు (మీకా 7:18-19). దేవుని ముందు నీవు పరిపూర్ణముగా నిలబడియున్నావు..

ఇప్పుడు, నీపేరు క్రొత్త పుస్తకములో యున్నది, జీవగ్రంథములో కాదు, కాని గొర్రె పిల్ల జీవగ్రంథములో. గొట్టె పిల్ల దేనిని విమోచించినదో అది, నీ సహజ ఐక్యతకు సంభంధించిన పాత పుస్తకముకాదు, కాని నీవు క్రొత్త వధువుయైయున్నావు. హల్లెలూయ! నీ క్రొత్తజీవము గొట్టె పిల్ల జీవగ్రంథములో యున్నది. అదే నీ వివాహ పత్రము. (హల్లెలూయ). అక్కడ ఆది నుండియున్న నీయొక్క నిజమైన నిత్యమైన జీవము నిన్ను పట్టుకొన్నది.

ఇప్పుడు, నీవు క్షమించబడుటయేగాక, నీవు నీతిమంతుడివిగా, తీర్చబడినావు, మహిమ, నీతిమంతుడివిగా తీర్చబడినావు రోమా 5:1 చెప్పినది, కాబట్టి విశ్వాస మూలమున నీతిమంతులుగా తీర్చబడి..." ఆ వాక్యమును పైకిచూడండి. ఆమాటకు భావము క్షమించబడెననికాదు, నీతిమంతులముగా తీర్చబడియున్నామని ఆమాటకు భావము. నీవు క్షమించబడియున్నావని దాని భావముకాదు. ఉదాహరణకు, నేను బాగా త్రాగి ఎవో చెడ్డ కార్యములను చేసియున్నానని మీరు వినియున్నారు తరువాత నాదగ్గరకు వచ్చి ఇలా చెపుతారు.. నేను ఆ కార్యములను చేయలేదని మీరు తెలసుకొన్నారు. అప్పుడు మీరు నాదగ్గరకు వచ్చి, "బ్రదర్ బ్రెనోం, "నేను నిన్ను క్షమిస్తాను". నన్ను క్షమిస్తారా? మొదటి స్థానములో నేను ఆపనిని చేసియుండలేదు.

ఇప్పుడు, నేను దానిని చేసియున్నట్లైతే, నేను దోషినైయున్నాను మీరు నన్ను క్షమిస్తారు, మరియు నేను దోషిగాయుండను కాని ఇంకనూ నేను నీతిమంతుడిగా తీర్చబడలేదు, కారణము నిజానికి నేను దానిని చేసియున్నాను. కాని "నీతిమంతుడుగా తీర్చబడుట", అనగా నీవు దానిని ఎన్నడూ చేసియుండలేదని భావము. ఆమెన్. అది కనీసము లెక్కించబడలేదు. అది ఎలా జరిగియున్నది? జ్ఞాపకమునకురాని సముద్రము అనే దేవుని పుస్తకములో, నీ పాత పుస్తకము మరియు వివాహము చనిపోయనదై విడాకులివ్వబడినది, మరియు కనీసము అది దేవుని జ్ఞాపకములలో ఏమాత్రమునులేదు. ఆమెన్. నీవు నీతిమంతుడిగా తీర్చబడినావు. అది నిందించబడినది... నీవు నిందించబడి యున్నావు మొదటి స్థానములో నీవు దానిని ఎన్నడూ చేసియుండలేదు. పాత ఐక్యత జ్ఞాపకమునకు రాని సముద్రములో పడవేయబడియున్నది. ఆదినుండే నీవు దానికి వివాహము కాబడియుండలేదు. ఆయన, పెండ్లికుమారుడు నీ స్థానములో నీ అవమానమును ఆయన భరించియున్నాడు. ఆయన నీ స్థానమును తీసుకొనియున్నాడు, కారణము జగత్తు పునాదికి ముందే ఆయన వధువుగా యుండుటకు నీవు ఆయనకొరకు ముందుగా

నిర్ణయించబడినావు. బైబిలు ఆరీతిగా చెప్పియున్నది. నీవు ముందుగా నిర్ణయించబడిన విత్తనమైయున్నావు (గలతీ 4:6-7).

దీనిని చేయటానికి నీవు ఎలా వచ్చావు? నీ మొదటి వివాహముద్వారా వ్యభిచారిణి యగు తల్లియైన అవ్వద్వారా నీవు మోసగించబడియున్నావు. అది నీ సొంతపొరపాటుకాదు. నీసహజమైన పుట్టుక ద్వారా, వ్యభిచరించిన అవ్వద్వారా పుట్టావు. ఆకారణము చేతనే నీవు ఒక వ్యభిచారిగా పుట్టావు. ప్రారంభమునుండియే నీవు పాపివైయున్నావు. అది నిజము, నీవు దానిలోనికి మోసగించబడియున్నావు. లేదు, అది ఏ మాత్రము నీపొరపాటు కాదు, నీవు దానిని ఎన్నడూ చేయలేదు. ఏలయనగా నీలోయున్న ఆచిన్న బీజము, జగత్తు పునాదికి ముందే నీవైయున్నావు. దేవుడు గొర్రెపిల్ల జీవగ్రంథములో నీ పేరును ఉంచియున్నాడు.

ఆయన, పెండ్లికుమారుడు నీ అవమానమును తొలగించి, వాక్యజలముతో మరియు రక్తజీవముతో నిన్ను కడుగుట ద్వారా దానిని జ్ఞాపకముకు రాని సముద్రములో పడవేసి యున్నాడు. అదే బైబిలు చెప్పియున్నది.

నీవు వివాహము చేయబడిన నీ మొదటిభర్త (అనగా లోకము), సంఘముద్వారా వాక్యముతో నీకు ఉదకస్నానముచేసి, నిన్ను ముందుగా నిర్ణయించియున్నాడా లేక అభిషేకించబడిన పెండ్లికుమారుడా? అది మంచిగా వినబడుటలేదు, అది కాదంటారా? నీవు దానిని సంఘ పంచాంగ పుస్తకములో కనుగొంటావు, కాని దేవుని బైబిలులోకాదు. వాక్యముతో ఉదకస్నానము చేయించుటద్వారా, వాక్యముద్వారా, (ఎఫెసీ 5:22-27). నీవు ప్రారంభములోనే దానిని (తప్పు) ఎన్నడూ చేయనివాడవుగా, నీవు సంపూర్ణముగా నీతిమంతుడివిగా తీర్చబడి నిలబడియున్నావు.

ఇప్పుడు సంఘమునకు ఇది నావర్తమానమైయున్నది. నీవు నిలబడియున్నట్లైతే, నీవు దేవుని వాక్యము మీద నిలబడియున్నట్లైతే మరియు దేవుని వాక్యముతోనే, ప్రతి ఆమెన్, ప్రతిపొల్లుతో, ప్రతికొమ్ముతో నిలబడియున్నట్లైతే, నీవు ఎక్కడ నిలబడియున్నావు? నేను మీకు చెప్పుటకు ప్రయత్నించుచున్నాను. ఆ తొక్కలనుండి బయటకు లాగుకొని గోధుమలలోనికి వచ్చి, అక్కడ సూర్యనిముందు మీరు పరిపక్వము కాగలరు. కలుసుకొనివచ్చుచున్నది నేను వినగలను. మొదటిస్థానములో నీవు ఏమియు చేయనట్లుగా (ఏతప్పు) సంపూర్ణముగా నీతిమంతుడివిగా తీర్చబడినీవు నిలబడియున్నావు. హల్లెలూయ. కృతజ్ఞతలిచ్చుటను గూర్చి మాట్లాడండి. నాకు ఎంతో మంచి అనుభూతి కలుగుచున్నది. నేను ఎరిగియున్నదేనికంటెను. దానికొరకే నేను ఎక్కువ కృతజ్ఞతను కల్గియున్నాను..

మీరు స్వచ్ఛమైన, కన్యకమైన, పాపములేని దేవుని కుమారుని యొక్క వధువై యున్నారు. దేవుని యొక్క ఆత్మతో జన్మించిన ప్రతి పురుషుడు మరియు ప్రతి స్త్రీ, మరియు యేసుక్రీస్తు యొక్క రక్తములో కడుగబడినవారు, మరియు దేవుని ప్రతిమాటను నమ్మువారు, మొదటిస్థానములో వారు ఎన్నడూ పాపముచేయుని వారుగా నిలబడియున్నారు. మీరు పరిపూర్ణులైయున్నారు. యేసుక్రీస్తు యొక్క రక్తము.

ఈ ఉదయమున నేను తప్పక చనిపోవలసివచ్చినచో, మరియు మరొక మనిషి నాయొక్క స్థానమును తీసుకొన్నట్లైతే, ఆపాపముకొరకు నేను చనిపోవలసిన పనిలేదు. కారణము మరొకరు నాస్థానమును తీసుకొనియున్నారు. యేసు, వాక్యము నాస్థానమును తీసుకొనియున్నది. ఆయన నావంటివాడయ్యాడు, ఒకపాపివలె, నేను ఆయనవలె మారునట్లు, వాక్యముగా. ఆమెన్. నేను దానిని నమ్మకముగా పట్టుకొననియ్యండి. సంఘమునకు కాదు. వాక్యమునకు, ఆమెన్.

ఓ, శరీరము వాక్యముగా మారుచున్నప్పుడు, మరియు వాక్యము శరీరముగా మారుచున్నపుడు, ఇప్పుడు సంఘములో ఆ ఆత్మసంభంధమైన ఐక్యతను చూడండి. ప్రత్యక్షపర్చబడి, సత్యమని ఋజువుచేయబడి, ఈదినమునకు బైబిలు ఏమిచెప్పియున్నదో సరిగ్గా అదే జరుగుతుంది, అది దినదినము జరుగుచున్నది. ఏమిటి, ఆ ఎడారులలో బయట అది ఎంతో వేగముగా కూడగట్టుచున్నది, మరియు కార్యములు జరుగుచున్నవి. నేను కనీసము దానితో పైకి నన్ను నేను లేపుకొనలేకపోవుచున్నాను. ఆయన సంఘముతో ఐక్యమగుటకు మనము యేసు రాకడను సమీపించుచున్నాము, అక్కడ వాక్యము వాక్యముగా మారును.

పరిశుద్ధాత్మయొక్క పిలుపు హృదయములను వెదుకుచున్నది... నీవు సంపూర్ణముగా నిలబడియున్నావు. మొదటిస్థానములో నీవు ఎన్నడూ తప్పుచేయలేదు. కనీసము దేవునికి అది తెలియదు.. అది జ్ఞాపకమునకురాని సముద్రములో యున్నది. నీవు ఎన్నడూ దానిని చేయలేదు. నిందించు వాని ద్వారా దాని విషయములో నీవు నేరము మోపబడియున్నావు కాని నిజానికి ఆది నుండియే నీవు ఒకక దేవుని కుమారుడివిగా లేక ఒక దేవుని కుమార్తెవుగా యుండుటకు నీవు ముందుగానే నిర్ణయించబడియున్నావు. నీవు అక్కడ శుద్ధీకరించబడి నిలబడియున్నావు, మరియు నీ పాత విడాకుల పుస్తకము తీసివేయబడి చనిపోయియున్నది, కనీసము అది ఉనికిలో లేకుండా సంపూర్ణముగా దేవుని మనస్సులోనుండి తీసివేయబడి యున్నది. నీవు కన్యకయైన క్రీస్తు వధువుగా యున్నావు, క్రీస్తు రక్తములో కడుగబడియున్నావు. ప్రశస్తమైన, పవిత్రమైన, పాపములేని, దేవుని కుమారుడు తన సొంత రక్తము అనునీటిద్వారా తాను శుద్ధి చేసిన వధువు వాక్యముతో ఆయన నిలబడియున్నాడు, ప్రారంభమునకు ముందే తండ్రి రొమ్ములో ముందుగా నిర్ణయించబడిన నిన్ను తీసుకొనుటకు ఆయన శరీరధారిగా ప్రత్యక్ష పర్చబడినాడు, ఆయనవలె, ఆయన యుండియున్నట్లుగా....

ఆ గొప్ప దేవుని గుణలక్షణముగా పిలువబడినవాడు ఆయనేయైయున్నాడు, అదే ప్రేమ, మీరు ఏమైయున్నప్పటకీ, మీరు దేవుని సేవకులైయున్నారు. దేవుడు మిమ్మును ఏది చెయ్యమనికోరినను, మీ స్థానము ఎక్కడైననూ... దేవుడు తన సంఘములో కొందరిని అపొస్తలులుగాను, ప్రవక్తలుగాను, కాపరులుగాను, ఉపదేశకులుగాను నియమించి యున్నాడు. (ఎఫెసీ 4:11-16). ఆయన తన సొంత ముందు నిర్ణయము అనే సద్గుణము ద్వారా దానిని నియమించియున్నాడు. మరియు నీవు దానితోనే ఆరంభమైయున్నావు. నీమొదటి వివాహము రద్దుచేయబడినది. మొదటి స్థానములో నీవు ఎన్నడూ దానిని

చేసియుండలేదు. కారణము దానిని ఒక్కటి మాత్రమే చేసినది, అదే దేవుని కుమారుడు, స్వయముగా, దిగివచ్చియున్నాడు, మరియు దేవుని కుమారుని రూపములో నీస్థానమును తీసుకొనియున్నాడు, యేసుక్రీస్తు, నీళ్ళద్వారా నిన్ను కడిగియున్నాడు... వాక్యమనే జలముద్వారా నిన్ను కడిగియున్నాడు. వాక్యము, సంఘశాఖకాదు, వాక్యము నిన్ను కడిగియున్నది. కాని వాక్యమనే జలములలో నీవు నిలబడకపోయినట్లైతే, నీవు ఎలా కడుగబడబోవుచున్నావు? నీవు ఇంకనూ అవ్వవలె మచ్చతోయున్నావు.

“ఓ, ప్రియమైన చనిపోవుచున్న దేవుని గొర్రెపిల్ల, ఇంకే మాత్రము పాపము చేయకుండా, మూల్యము చెల్లించి విడిపించబడు దేవుని సంఘమంతా రక్షించబడువరకు, నీప్రశస్త రక్తము దాని శక్తిని ఎన్నడూ పోగొట్టుకొనదు (1యోహాను 3:4-6,9 5:18).

పాపమనగా యేమిటి? పాపమనగా అవిశ్వాసము (యోహాను 16:7-11). దేనిలో అవిశ్వాసము? వాక్యమునందు. దేవునియందు అవిశ్వాసము, అదే వాక్యమైయున్నది. స్వచ్ఛమైనది, కల్తీలేనిది (ఓ, హల్లెలూయ), త్వరలోనే ఆకాశములలోనికి వెళ్ళిపోవుచున్నాను. ఆమెన్. నిలబడి సిద్ధముగాయున్నాము.., ఆలోచించు, నీవస్త్రములు రక్తముకారుచున్న వాక్య జలముతో శుభ్రముచేయబడినవి. వాక్యము రక్తముగా మారుతుంది. వాక్యము నీకొరకు రక్తమును కార్చినది, దేవుని జీవము వాక్యములో యున్నది, మరియు వాక్యము నీకొరకు రక్తమును కార్చినది. అట్లు ఈవేశ్యల మురికినుండి నీవు శుభ్రము చేయబడి, వాక్య జలముద్వారా కడుగబడి మరియు శుద్ధీకరించబడుట ద్వారా అది నీమనస్సును నీహృదయమును దేవుని మీద మరియు ఆయన వాక్యము మీద ఉంచినది. (6)

ఇప్పుడు, ఈజీవితము అన్నిరకములైన చెడుగులను కలిగియున్నది అందుచేత రాబోవుచున్న జీవితము వీటిని కలిగియుండదు. దీనిలో శరీర వ్యామోహము, రోగము, మరణము వున్నది, కారణము ఇది ఏమైయున్నది? ఆయన వెళ్ళినది ఈగృహమును సిద్ధపరచుటకు కాదు. ఇది ఒక తెగుళ్ళ గృహమైయున్నది. తెగుళ్ళ గృహమనగా మీలో ఎంత మందికి తెలుసు? నిశ్చయముగా. అవును, నీవు దానిలోనే జీవించుచున్నావు. తెగుళ్ళ గృహమనగా రోగులందరినీ నీవు ఆ గృహములో చేర్చుతావు. అవును, పాపము సరిగ్గా మనకు చేసినది అదియే, మనలను భూసంభంధమైన తెగుళ్ళ గృహములో ఉ ంచినది. తెగుళ్ళ గృహములోనికి వారు ఎవ్వరినీ రానియ్యరు, కారణము అక్కడ అన్ని విధములైన క్రిములు ఎగురుతూవుంటాయి మరియు ప్రజలు ఈ క్రిములను ఎక్కించుకొని వారికి వారే రోగులవుతారు. మరియు పాపము దయ్యము యొక్క తెగుళ్ళ గృహములోనికి మనలను తెచ్చినది (రోమా 7:22-25).

ఓ, కాని మరొకటి నాతండ్రి గృహముగా పిలువబడినది. “నేను వెళ్ళి మీకు స్థలమును సిద్ధపరచి, ఈ తెగుళ్ళ గృహములోనుండి మిమ్ములను విడిపించి నాతండ్రి

గృహములో మిమ్మును ఉంచుదును". (యోహాను 14:1-3). ఆమెన్. నీవు అక్కడే యున్నావు. ఈపాత భూసంభంధమైన తెగుళ్ళ గృహములో నుండి బయటకు తీయును.

నీకు ఒక స్థలమును సిద్ధపరుచటకు ఆయన వెళ్ళియున్నాడు. ఒక పరిపూర్ణమైన స్థలము, అక్కడ చెడుగుఉండదు, అక్కడ రోగము ఉండదు, ముసలితనము ఉండదు, మరణము ఉండదు. అది ఒక పరిపూర్ణమైన స్థలమైయున్నది, నిన్ను ఆ పరిపూర్ణతకు పిలుచుచున్నది. మరియు నీవు అక్కడకు వెళ్ళుటకు పరిపూర్ణత చెందవలసియున్నది. బైబిలు ఆ రీతిగా చెప్పియున్నది. యేసు అన్నాడు, "పరలోకమందున్న మీ తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు", మరియు అది ఒక పరిపూర్ణమైన రాజ్యమైయున్నది, కాబట్టి తప్పక అది ఒక పరిపూర్ణమైన ప్రజ దానిలోనికి రావాలి, కారణము నీవు అక్కడ నిలబడి ఒక పరిపూర్ణమైన దేవుని కుమారునికి వివాహము చేయబడతావు, నీవు తప్పక ఒక పరిపూర్ణమైన వధువైయుండాలి. పరిపూర్ణమైన దేవుని వాక్యము ద్వారా తప్ప మరి దేని ద్వారా నీవు దానిని చేయగలవు, అది వేరు చేయు జలములైయున్నవి, మనపాపముల నుండి మనలను కడిగియున్నవి. ఆమెన్. అది నిజము, యేసుక్రీస్తు యొక్క రక్తము.. దానిని ఆలోచించండి. కారుచున్న, రక్తపు వాక్యము (ఆమెన్), రక్తము, వధువును లోనికి కదుగుటకు దేవుని వాక్యము యొక్క కారుచున్న రక్తపు వాక్యము (ఆమెన్), రక్తము, వధువును లోనికి కదుగుటకు దేవుని వాక్యము యొక్క కారుచున్న రక్తము. ఆమెన్. అవునండి. ఆమె సంపూర్ణముగా, కన్యకగా, స్వచ్ఛముగా నిలబడియున్నది, మొదటి స్థానములో ఆమె ఎన్నడూ తప్పుచేసియుండలేదు. ఆమెన్. ఆమె దానిలోనికి వలవేయబడినది. ఆయన సిద్ధపరచుటకు వెళ్ళిన తండ్రి గృహము అక్కడ యున్నది. (7)

=వటవతీవఅ౦ఫవం:

1. ప్రశ్నలు మరియు జవాబులు. కోడ్ పేజి 1109-1110, ప్ర.నెం. 355
2. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక (6) పేజి 206-207, పేరా 244-249.
3. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 5 మరియు 6. పార్టు 1. పేజి 184-186. పేరా 104-107-113-118.
4. ఈ మెల్కి సెదెకు ఎవరు, పేరా 113.
5. దేవుడు సామాన్యత యందు దాగియున్నాడు. (63-0412)
6. అదృశ్య ఐక్యత. పేజి 32-39.
7. జరుగనై ఉన్న సంగతులు, పేరా 61-62.